సమస్య తీరింది

"ఏమి చేశావా సుకుమార్ ?" అన్నాడు, కళ్ళజోడు పైనించి అతన్ని చూస్తూ, లోపల ప్రవేశిస్తున్న ఒక ముసలాయన

అంతవరకు కిటికీలో కూచుని, ఎగురుతున్న నీలిపొగలోంచి, నీలాకాశాన్ని చూస్తూ, ప్యాసిఫిక్ జగత్తుల్లో ఊహావిమానాలపైపయనిస్తున్న సుకుమార్ ఉలిక్కిపడిలేచి, సిగరెట్ ఆర్పి పారేసి, "రండిసార్! నమస్తే. నా పేరే!" అన్నాడు

ఆయన నిలబడలేనన్నట్టుగా ఈజీచైర్‌ని ఆక్రమించేడు.

సుకుమార్ నుంచునే వున్నాడు.

"కూచోండి. మీతో ఒక అర్జంట్ విషయం మాట్లాడదామని వొచ్చాను. కొంచెం సావకాశంగా వినాలి" అన్నాడాయన, ఒకపాడిదగ్గు దగ్గి.

ఏమీ అర్థంకాక సుకుమార్ శక్తిహీనుడిలా కూచున్నాడు "చెప్పండి" అంటూ.

"ఆఁ! ఏంలేదు మా అమ్మాయి మొన్న ఆంధ్రా మెట్రిక్‌కు కట్టింది కాని కట్టుదిట్టంలేని మూలాన పాస్ కాలేదు. మీరు కొంచెం దయుంచి, తప్పక మా ప్రార్థన అంగీకరించి, రెండునెల్లు కష్టపడి ప్రైవేట్ చెప్పినట్టయితే, మీరుణాన్ని ఎప్పటికీ తీర్చుకోలేని వాళ్లమవుతాం మీకష్టానికితగిన ప్రతిఫలం ఇయ్యడానికి సిద్ధంగా వున్నాను" అన్నాడు ముసలాయన.

సుకుమార్ హృదయం తేలికపడింది ఇదివరకు ఆయన్ను చాలా సార్లు రోడ్‌మీద చూశాడు. కాని ఏదో అనుమానంతో తన వైపు చూస్తున్నట్టుగా తోచి మనస్సులో చాలా బాధపడ్డాడు. తర్వాత ఆయన చూపుల్ని తప్పించుకునే తిరిగేవాడు. అలాంటివ్యక్తి తన గదికి రాడంతో, మొదట మనస్సుని ఏదో ఆందోళన పీడించసాగింది. ఇపుడది నివృత్తి అయింది.

సుకుమార్ వెంటనే అన్నాడు: "మీకు తెలీదనుకుంటాను, ట్యూషన్లు చెప్పే అలవాటు నాకులేదని. చాతనైనంతవరకూ స్కూల్లోనే చెబుతాను, అంతే! నన్ను క్షమించండి!!"

ముసలాయన వొదల దల్చుకోలేదు: "ఆవిషయం తెల్సి వొచ్చాను ప్రత్యేకం డబ్బుకోసం కక్కుర్తిపడే వాళ్లెప్పుడూ సరిగా చెప్పనే చెప్పరు. రెండువందల రూపాయలవరకూ ఇవ్వగలను. మీరు తప్పక శ్రమపడాలి" అన్నాడు.

రెండువందలు! సుకుమార్ నోట్లు జలదరించింది. ఎన్ని కాప్స్టన్ సిగరెట్ల పాకెట్లు వొస్తాయి! పట్నంవెళ్లి ఎన్ని సినిమాలు చూడవచ్చు! వెధవనియమాలు! అంతడబ్బు వొస్తుంటే వాటిని వొదులుకుంటే నేం?

అప్పటికీ "మరేమీలేదండీ! నాకు అలవాటులేదు ఫలితానికి గారంటీ ఇవ్వలేను. అందుకే ఆలోచిస్తున్నాను" అని సణిగాడు.

"దానికి మీరేంచేస్తారు?" అని సమాధాన మిచ్చాడు ఆముసలాయన.

"ఐనా, సాయంత్రంవొచ్చి పరీక్ష చేస్తాను. అప్పుడుగాని ఏమాటా చెప్పలేను" అని కొసిరాడు సుకుమార్.

శాంతి కృష్ణమూర్తి

ఆయన "థాంక్సు! తప్పకరండి" అని వెళ్లాడు.

2

ఆ పట్నంలో సుకుమార్‌ని ఎరగని వాళ్లెవరూ వుండరు. ఉన్నత పాఠశాలలోని వుపాధ్యాయులందరిలోను చిన్నవాడూ తెలివైనవాడూ కావడమేకాక, సర్వవిధాలైన లలితకళలకు ఆలవాలమైన ఆనగరంలో సుకుమార్ పాల్గొనని నాటక ప్రదర్శనంగాని, సాహిత్య సభలుగాని, త్యాగరాజ మహోత్సవాలుగాని వుండవు. ఈకళాప్రియత్వముకూడా అతనికి ప్రజాసన్నిహితత్వంకొని తెచ్చింది. అందుకే అతన్నెరగని వారులేరు.

అంతేకాదు! రెండువందల రూపాయలు తెచ్చుకునే అవివాహితుడు ఊళ్లో వుండడం పెళ్లికాని పంతులమ్మలకు, పెళ్లి ఈడుకొచ్చిన విద్యార్థినులకూ కూడా ప్రత్యేకాకర్షణ అవడంలో ఆశ్చర్యం ఏమీ లేదనుకుంటాను.

ముసలాయన వెళ్లాక సుకుమార్‌కు ఎన్నాలోచనలు కలిగాయి:

తానసలు ఆడపిల్లలకి చదువుచెప్పగలడా? మొగవాళ్లయితేనయానోభయానో చెప్పవచ్చును! కాని విద్యార్థినులతో ఎలా! ఆ అమ్మాయెలా వుంటుందో? ఎలాంటిదో? ఛా! ఎలాంటిదైతే తన కెందుకు! తన పని తను సరిగా చేసుకుంటే చాలు.

'ప్యాసవడానికి మీరెలా గ్యారంటీ ఇస్తారు?' అన్నాడుగాని, నిజంగా అలా అనిపిస్తుందా? ప్యాసే కాకపోతే నతకెంత అవమానం?

చివరికి 'నే నేంచేస్తానూ నాస్థివిధి నెరవేరుస్తాను. తర్వాత ఏమవుతేనాకేం?' అనుకున్నాడు.

ఆలోచనల్తో కాలం రెక్కలు కట్టుకుని పారిపోయింది

సాయంత్రం రానే వొచ్చింది; సుకుమార్ వాళ్ళింటికి వెళ్ళనూ వెళ్లాడు.

ముసలాయన చాలా ఆదరించి హాల్లోకి తీసుకువెళ్లాడు.

అక్కడ చాలా కుర్చీలున్నాయి కిటికీలకూ ద్వారాలకూ అద్దకం వెయ్యబడిన వాయిల్ తెరలు కట్టబడ్డాయి గోడలని రకరకాల కాలండర్లు అలంకరించి వున్నాయి సుకుమార్‌కు ఆయింటినీ, ఆనవనాగరికపు ఏర్పాటుల్నీ చూడగానే వొళ్లు పులకరించింది.

"అదృష్టవంతులు" అనుకున్నాడు ఆశ్చర్యంగా కళ్లని పెద్దవిచేసుకు చూస్తో ఫలహారంచేస్తున్నంతసేపూ, ముసలాయన సుకుమార్ తన కోరికను మన్నించినందుకు సంతోషించినట్టున్నాడు మనసులో. అదే పనిగా అతన్ని పొగడసాగాడు.

"మీసంగతి మావాళ్లకు కూడా చెప్పాను. వాళ్లెంతో ఆనందించారు మా అమ్మాయి చదువుకుంటే మీదగ్గరే చదవాలన్నారు!" అన్నాడు నవ్వుతో.

సుకుమార్ టీ తాగడం పూర్తిచేసి, చేరుమాలుతో మూతి తుడుచుకున్నాడు

తమలపాకు లిచ్చినతర్వాత ఆవృద్ధుడు "భారతీ, భారతీ! పుస్తకాలు తీసుకొని, రా అమ్మా" అని కేకేశాడు

"వస్తున్నా నాన్నా!" అంది సన్నని ఓ కంఠం లోపలినుండి

కంఠం తియ్యగానే వున్నట్టనిపించింది, అతనికి. అతను సస్పెన్సు భరించలేకపోయేడు. త్వరగా వొస్తే బాగుండు ననుకున్నాడు

మరుక్షణంలో చాలా అందంగా, నాజూగ్గా, సన్నగా, పొడుగ్గా వుండి; లేత ఆకుపచ్చనిచీరతో శరీరాన్నంతని కప్పుకుని, పుస్తకాలతో వొ[illegible]

ఆంధ్రపత్రిక

మన్మథ ఉగాది సంచిక

కొన్ని ముఖ్య రచనలు

వ్యాసాలు:

శైవము-ఆంధ్రదేశము - శ్రీ కురుగంటి సీతా రామయ్యగారు అష్టదిగ్గజములు-శ్రీ నిడదవోలు వెంకట రావుగారు చిలకమర్తి నాటకకర్త-శ్రీ దివాకర్ల వెంకటావధానిగారు సంస్కృత ప్రహసనములు-శ్రీ బొమ్మకంటి శ్రీనివాసాచార్యులుగారు రచనా లక్ష్యం-శ్రీ పి గణపతి శాస్త్రిగారు సందవర్న ప్రణాళిక-శ్రీ కె. వి రమణ గారు బెర్గసన్ తత్త్వవాదము-శ్రీ పారనంది జగన్నాథ స్వామిగారు. నన్నయ రచనలలోని వళిప్రాసములు-శ్రీ రావూరి దొరస్వామి శర్మగారు

కథలు:

కాళరాత్రి- శ్రీ పంతుల శ్రీరామశాస్త్రిగారు పువ్వులు-శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రిగారు సంప్రదాయం-శ్రీ కొనకళ్ల వెంకటరత్నంగారు అసలు కారణం-శ్రీ వేమూరు వెంకటరామనాథంగారు త్రినేత్రుడు-శ్రీ రావూరి భరద్వాజగారు మర్యాదస్థుడు-శ్రీ 'శారద' గారు విశిష్టం-శ్రీ ఘట్టి కృష్ణమూర్తిగారు

కవిత:

ఉగాది-శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారు వీర చానమ్మ శ్రీ జి జాషువాగారు. ఆతడు-శ్రీ తుమ్మల సీతా రామమూర్తిగారు. మాధవహేల-శ్రీ సి. నారాయణ రెడ్డిగారు.

నాటికలు:

బెడద-శ్రీ చోడవరపు రామశేషయ్యగారు. విచ్చు కత్తులు. శ్రీ మంథా వెంకటరమణరావుగారు

త్రివర్ణ చిత్రాలు:

సుచిత్రము-రతీమన్మథులు. శ్రీ దశిక రామలింగేశ్వరరావుగారు అధికార ప్రధానము-శ్రీ రణవీర సక్సేనా గారు ముగ్ధ-శ్రీ కె సి యస్ పణికర్ గారు బలిమూర్తి శ్రీ కె సి యస్ పణికర్ గారు

రేఖా చిత్రాలు:

ప్రమథగణం. శ్రీ కె వేణుగోపాల్ గారు. సుందర మూర్తి-శ్రీ కె వేణుగోపాల్ గారు

ఇవిగాక ఇంకా ఇతర రచనలతోను, చిత్రాల తోను, మన్మథ సంవత్సర పంచాంగంతోను అత్యంతా కర్షకంగా వెలువడింది

వెల. రెండు రూపాయలు.

పోస్టుద్వారా పంపుటకు 15 అణాలు

అదనము వి. పి లు పంపబడవు

మేనేజరు, ఆంధ్రపత్రిక.

భారతి అతని హృదయాన్ని రంజింప చేసింది.

భారతి టేబిల్ పై పుస్తకాలుంచి ఎదురు కుర్చీమీద తల వొంచుకుని కూర్చుంది.

ముసలాయన బయట గుమ్మందగ్గర, బయటగా కుర్చీ వేసుకున్నాడు.

"ఏం బిడియపడక పంతులుగారు చెప్పిం దంతా బాగా నేర్చుకో. అన్నిటికి సరిగా సమాధానం చెబుతాడు" అని వెళ్లి, కుర్చీలో శరీరాన్ని చేర్చి దినపత్రికా పఠనంలో నిమగ్నుడయ్యాడు.

"నువ్వు ఏయే సబ్జెక్టుల్లో వీక్‌గా వున్నావు?" అన్నాడు సుకుమార్.

"ఇంగ్లీష్, సైన్సు, లెక్కలు" అంది భారతి

ఇంగ్లీషు పుస్తకం తీసుకొని కొంత డిక్టేషనూ, ఒకటి రెండు ప్రశ్నలూ, ఒక లెక్కా, సైన్సులో కొన్ని ప్రశ్నలూ ఇచ్చాడు భారతి తోచిన జవాబులు తల ఎత్తకండానే రాసింది. తప్పులు ఎక్కువ లేవు

★ సమస్య తీరింది ★

సుకుమార్‌కు ఆ సుకుమారికి చదువు చెప్పడం సులువే ననిపించింది.

అతని బడిలో విద్యార్థులు అతని మనోరథంలో మెరిశారు. ప్రతీ క్లాసుకీ పది పదిహేను మందిని తప్పిస్తే, చదువుమీద శ్రద్ధవున్నవాళ్లే కనపడరు. అంతకంటె ఈ అమ్మాయి స్టాండర్డు చాలా బాగున్నట్టనిపించింది

టెస్టు చెయ్యడం అయ్యాక, "ఈవేళకి చాలు" అని లేచాడు. భారతి కూడా లేచింది.

ముసలాయన "ఏం పరీక్ష చేశారా?" అన్నాడు, అతన్ని కూచోమంటూనే

"ఆఁ ఫరవాలేదండీ మరి శ్రమపడి చెబుతాను. మీ అమ్మాయికూడా కష్టపడి చదవాలి. ఆపైన దేవుడిదే భారం" అన్నాడు సుకుమార్ దేవుణ్ని ముందుగానే, రాబోయే ఫలితానికి అడ్డుగా పెట్టుకోవడం ఎందుకైనా మంచిదనుకుని.

"అంతేలెండి నేడే ప్రారంభం అనుకోండి - ఈవేళ మంచిరోజు కూడా! మీకు వీలున్నప్పుడు వచ్చి, చెప్పి వెడుతూండండి" అన్నాడు.

సుకుమార్ సెలవు తీసుకున్నాడు

ఇంటికి వొచ్చాడన్నమాటే గాని అతని మనసు మనసులో లేదు. తీయని ఆలోచనల్లో మెదడు ఆనందపరవశమవసాగింది

భారతి! పేరు ఎంతచక్కగావుంది?

ప్రైవేటు చెప్పడమంటె - అన్నాకూ ఆముదం తాగడంతో సమానమనుకున్న అతనికి ఏమీ కష్టమనిపించలేదు.

'సంస్కారం గల కుటుంబం' అనుకోసాగాడు; 'ఇంకా మూడు నెల్లు గడవాలి! అప్పుడే వెర్రి మొర్రి ఆలోచనలకి పోతే ఎలాగ?'

అన్నిటి కంటె ఆశ్చర్యం కలిగించిన దతనికి, ఎదురుగా కిటికీ తెరమాటున 'సిల్హౌట్'లా కదలినవ్యక్తి! ఎవరబ్బా! మధ్య మధ్య ముసిముసి నవ్వులూ, నిట్టూర్పులూ కూడా వినపడేవి.

తనమీద నిఘా కాదుకద! నిఘా ఐతే నవ్వెందుకు?

రకరకాల ఆలోచనలూ - అవి అంతులేనివి

హోటలు కెళ్లే టప్పటికి ఎనిమిదిన్నరై, చల్లనిఅన్నం సాక్షాత్కరించినా అతను గమనించనే లేదు.

మసాలా పాన్ బిడా వేసి, సిగరెట్ ముట్టించి ఇంటికి చేరాడు.

3

రోజులు గడవసాగాయి. చదువూ ముందుకు వేస్తోనేవుంది.

మేష్టర్‌గా భారతిమీద కొంత అధికార స్వరం ఉపయోగించసాగాడు.

అప్పుడప్పుడు ఇంగ్లీషులో తప్పులు పోయినా, లెక్కలు రాకపోయినా, సైన్సులో పటాలు దించడం చేతకాకపోయినా నవ్వించడం, యేడిపించడం మొదలైనవి మొదలెట్టాడు

భారతి చాలా గడుసు ఘటం! ఎప్పుడూ తలెత్తి అయినా చూసేదికాదు; చూసినా చూసినట్టు కనపడేదికాదు; అందులో అతను గమనించేలా అసలే చూడలేదు.

అది తెల్సుకున్న అతను ఏగోడవైపో, ఎదటి బాదం చెట్టువైపో చూస్తో పాఠాలు చెప్పేవాడు; 'నేలవైపు కాదు పుస్తకాన్ని చూడు, అని మందలించేవాడు; ఏదోవిధంగా భారతి దృక్కుల్ని ఆకర్షించాలని ప్రయత్నించేవాడు.

* * *

ఓరోజున లెక్కలురాక భారతి బాధపడుతుంటే కేకలేశాడు. కిటికీ తెరమాటున ఫక్కున నవ్వు వినవచ్చింది. ఓమారు మొహం తెరపైన కన్పడింది.

అతను ఆనందం పట్టలేక పోయాడు. తన హృదయానికి గేలం వేస్తున్నది ఒకరు కాదు; ఇద్దరూ.

భారతి లోపలికి వెళ్లి తల్లితో ఫిర్యాదు చేసినట్టుంది ఆ కిటికీదగ్గర నీడ నవ్వు మానింది

* * *

తను నెల్లాళ్లుగా పాఠాలు చెబుతున్న భారతిలో చలనం లేకపోవడంచూసి 'శిల హృదయం గావును' అనుకున్నాడు.

కాని ఆవేళ బాటనీలో తెలియని పాఠమేదైనా అడుగుతుంటే పుష్పము పాఠము తీసింది

ఆపాఠం మగవిద్యార్థులకి చెప్పడానికే వింతగా వుంటుంది. ఇంక తనేమిచెప్పగలడు?

ఐతేనేం? చదువూ తప్పుతుందా? నిర్భయంగా పుష్పంఅంశాలన్నీ చెప్పుకుపోయాడు.

ఆ ముసలాయన బయట కుర్చీలోనే ఐనా జంకలేదు రెండురోజుల తర్వాత ఎక్కడో కాఫీ తాగుతుంటే అతనికి గుర్తుకు వచ్చింది — నిజంగా పాఠం అర్థంకాక కాదు; తననోటిద్వారా విందామని అడిగిందేమోనని.

అప్పుడప్పుడు తన స్వంత పుస్తకాలు కొన్ని చదువుకోడాని కిచ్చేవాడు. మళ్ళీ తిరిగి వచ్చేటప్పుడు చక్కని న్యూస్ పేపర్ అట్టలతో తిరిగి వచ్చేవి.

ఒకసారి అడిగాడు:

"ఇవన్నీ ఎవరేశారు?"

"మా అక్కయ్య"

"ఆవిడ ఎంతవరకు చదువుకున్నారు.?"

"హెచ్. యస్. సి పాసైంది"

అతనడుగుతే సమాధానాలు బాగానే చెప్పేది కాని ఏమడుగుతాడు—పాఠాల్ని విడిచి ఏమన్నా మాట్లాడాలని వుండేది. పాఠాల ప్రశ్నలడిగితే నోటిని చెప్పేది కాదు—రాసి చూపించేది. అదీగాక ముందూ, వెనకా ఇద్దరు సెంట్రీలు.

ఆవేళ తను భారతికిచ్చిన ఇంగ్లీషు స్టోరీ పోయమ్సు పుస్తకాన్ని తీసుకువెళ్లాడు. దానికూడా అట్ట అమర్చివుంది చాలా సంతోషించాడు

దానిమీద 'భారతి' అని రాసివుంది. స్కూల్లో టీచర్లు చూస్తే బాగుండదని కవరు తీసేశాడు! దానిలోనుండి ఓచీటి కింద పడింది దాన్ని తీశాడు.

"నన్ను గురించి మా చెల్లినెందుకు అడగడం?

అహల్య"

అనివుంది.

భారతి అక్కయ్య అహల్యా! ఎంత అందమైన పేరు! పేరేకాకండా అహల్యమీద అతని అమితమైన ప్రేమ—ఎందుకంటే భర్త రాయైపొమ్మని శపిస్తే ఏంగాక —ప్రేమవిలువని గ్రహించిన ప్రేమమూర్తి!

ఇది బాగుండదనుకొని తానూ సమాధానానికి పుస్తకపు అట్టని పోస్టుమాన్‌గా వాడసాగాడు

మరోనెల గడిచే టప్పటికి ఉత్తరాల పోగు తయారైంది - ప్రేమలేఖలు!

పాపం భారతికేం తెలీవు! తెలిస్తే కథా గమనానికి అడ్డు తగిలేదేమో?

క్రమంగా సుకుమార్‌కి భారతిమీద ఆకర్షణపోయింది తెరవెనకాల, నీలినీడపై అతనిదృష్టి. ఆముసిముసి నవ్వుల్లో కోకిలనినదాన్ని వినేవాడు; ఆ నిట్టూర్పు శబ్దాల్లో విరహవేదని వినేవాడు.

తరచు ఏదోవంకని అతనికి కనపడసాగింది అహల్య; పెన్‌ఫ్రెండ్‌షిప్ అధికమయ్యాక

అతను చిరునవ్వు విసిరేవాడు. అహల్య చూపులో గ్రహించేది.

ఈగొడవల్లో బడిలో పదిసార్లు చేసిన లెక్కలైనా ఆన్సర్లు కలిసేవి కావు. భారతి 'మేష్టరుకే లెక్కలురావు' అని ఎక్కడ అనుకుంటుందోనని భయపడేవాడు తిరిగి మనస్సుని కేంద్రీకరించి అరగంట కష్టపడితేనేగాని ఆ లెక్కలు వొచ్చి యేడిచేవి కావు.

4

ఒకరోజున వర్షం జోరుగా వొచ్చి పాఠాన్ని చెదరకొట్టింది

ముసలాయన లోపలికి వొచ్చాడు. బాతాఖానీలో 'పెళ్ళిళ్ళ సమస్యలూ నేటి యువ

కుల సంకుచితత్వంబుద్ధులూ; తమ విలువని తెల్సుకోకండా ఆంధ్రదేశపుతల్లిదండ్రుల్ని పీడించాలని చూసేవారి నైజమూ! అన్నీ ఆముసలాయన లెక్చరులో దొర్లేయి !

సుకుమార్ ఆయనకు ఆత్మసంతృప్తి కలిగేలా "అవునండి, నిజమే. నేటి నవయువకులు అభ్యుదయం, అభ్యుదయం అంటూ భుజాలెగరేస్తూ, వెనక్కు అడుగేస్తున్నారు" అన్నాడు.

తర్వాత ఆయన తన బాధంతా వెళ్లడించాడు : నాలుగైదువేలు కట్న మిస్తామన్నా మంచి సంబంధాలు కుదరడం లేదనీ. అంతా

సుకుమార్ 'ఊఁ!' కొట్టిపూరుకున్నాడు 'నువ్వు చేసుకుంటున్నావా?! అని ఆయనా అడగలేదు; 'నావంటివాళ్లు మీకు కనపడరేం ?' అని ఇతను అనలేదు.

మనస్సులోమాత్రం అనుకున్నాడు, అహల్య తన హృదయాధి దేవతైతే బాగుండునని కాని తనంత తనువెళ్ళి ఎలా అడుగుతాడు. ? మగాడు ? పౌరుషఅంతే తగిలింది.

"ప్రయత్నం చెయ్యండి — మీకు దొరక్కపోవడమేమిటి యత్నిస్తే" అన్నాడు ఉపసంహారంగా.

5

ఒకనాటిరాత్రి .. ..

నక్షత్రాలు నవ్వలేదు, ఆకాశం పూల వర్షం కురిపించలేదు; ఖగోళాలు ప్రేమ సంగీతాన్ని ప్రసరించలేదు; చంద్రుడు నవ్వుతో తన సహస్ర హస్తాలతో భూదేవికి కితకితలు పెట్టలేదు.

ఐనా ఎందుకో సుకుమార్‌కు తీరని సంతోషం కలుగసాగింది పైవన్నీ జరిగినట్టేఅనిపించింది

మేఘాల్లో తేలుతూ, విగంధర్వ లోకంలోకో పోతున్నట్టు అనుకోసాగాడు. తనలో తనే నవ్వుకోసాగాడు.

అర్థశేరు మిఠాయికొని మిత్రులందరికీ పంచిపెట్టాడు. ఏమిటీ కారణం ?

—ఏమీ లేదు

"రేపురాత్రి ప్రభాకర్ హాలువద్ద మొదటి ఆట అనంతరంకలవండి

ఎక్కడికన్నా పోదాం. మీరుమీ లేఖలో రాసినటు నాకూ మీ ప్రేమకావాలి. అన్యమైన కోరికేదీలేదు

ఇదే అఖరి సందేశం

మీ అహల్య "

లెక్కలపుస్తకం అట్టలోంచి బయట పడింది.

ప్రేమలేఖల పర్యవసానమిది.

6

సుకుమార్ ఆత్రుతలో స్త్రీల గేటుదగ్గర వెతుకుతున్నాడు సినిమా వొదిలాక భార్యల సంరక్షణ దీక్షాపరతంత్రులైన భర్తలూ, తక్కిన స్త్రీల చుట్టపక్కాలు అక్కడ చేరారు.

రిక్షా టాంగావాలాలగోల మధ్య వుండనేవుంది.

"ఇటురండి" సన్నని గొంతుతో సుకుమార్‌ని పిలిచింది. అతను అనుసరించాడు.

జనాన్ని దాటాక "స్టేషన్‌కు పోదాం" అన్నాడు.

"సరే" అని తలూపింది అహల్య. ఇద్దరూ నడుచుకుని స్టేషన్‌కు వెళ్లారు. సుకుమార్ "రైలుటైం ఇంకా ఎంతవుం'దని అడిగాడు.

"రెండు గంటలు" అన్నాడు నిశాచరుడైన గుమాస్తా.

పొడుగాటి ప్లాట్‌ఫారంపైన మూలగా చీకటిలోనున్న సిమెంట్ బెంచీవైపు వెళ్ళి కూచున్నారు ఇద్దరూ.

ఆ నక్షత్రాల వెలుగులో, పరోక్షంగా స్టేషన్‌నుండి వచ్చి పడుతున్న దీపపు కాంతిలో ఇద్దరూ అనిర్వచనీయమైన ప్రేమ భావంలో మునిగి తన్మయత్వం పొందసాగారు.

తనచేతిలోనికి అహల్య వేళ్లని తీసుకున్నాడు, నిప్పుకణికల్లా వుండి బెండకాయలనిపోలిన వేళ్లు అతనికి వెచ్చదనాన్ని కలిగించడమేకాకండా, శరీరంలోనికి విద్యుత్తును పంపినట్టుకూడా అనుకున్నాడు

చలిగాలికి ఆగలేక చీరకొంగుతో తల కప్పుకుని, తక్కినదాన్ని కండువాలా కప్పుకుంది, అహల్య

వాళ్లు పరస్పరం చూసుకోవడంతప్ప మాటలేమీ జరగడంలేదు; ఎవరు విషయాన్ని ఎలా మొదలెట్టాలా ? అనేది తేలనేలేదు.

భవిష్యత్ కార్యక్రమమంతా ఆనాటిలేఖలోనే వ్రాశాడు సుకుమార్. మర్నాటికి హైదరాబాద్ చేరాలి. అక్కడ అతని మిత్రులూ, బంధువులూ చాలామంది వున్నారు. వాళ్లు ఎలాగా అతనికి సహాయం చేస్తారు. అక్కడవాళ్ల సహాయంతోనే పెళ్లి ఏర్పాటు.........

"ఏం భయంగావుందా ?"

"భయమెందుకు ?"

"వొంటరిగా పరాయి......"

"ప్రియుడు పరాయివాడెందుకౌతాడు?"

"ఎంత నమ్మకం ! "

"అవును; ఆడవాళ్ల బతుకే అంత!"

"ఎంత? "

"నమ్మి ప్రేమించిన వాడికోసం సర్వం త్యాగం చేసేంత—అంతే; అంతకంటె గత్యంతరం ఏముందీ? "

"నిజమే—పురుషులకంటె స్త్రీలేగొప్ప ప్రేమికులేమో అనుకుంటాను"

"స్త్రీలూ అలాగే అనుకుంటారు"

"ఏమని ?"

"పురుషులు గొప్ప ప్రేమికులని !"

"మీ నాన్నకి తెలుస్తే?"

"భయంలేదు"

"ఎందుకని ?"

రచయితలకు మనవి

మాకు కథలు, గేయాలు, చిత్రాలు, ఫొటోలు పంపేవారు ఈ క్రింది అంశాలను గమనించ ప్రార్థన.

ప్రచురించని వానిని త్రిప్పిపంపగోరే వారు బుక్ పోస్టుకు అవసరమైన స్టాంపులను, రచనలూ, చిత్రాలూ, ఫొటోలతోనే చేర్చిపంపాలి

బుక్ పోస్టుకు అణా స్టాంపుకు తక్కువ కాకుండా పంపాలి.

రచనలను కాయితానికి ఒకే వైపున సిరాతో వ్రాసిపంపాలి.

ఫొటోలు కనీసం కార్డు సైజులో వుండాలి నెగటివ్‌లు స్వీకరించబడవు.

చిత్రాలు ఇండియన్ ఇంకుతో వేసిపంపాలి రంగుల చిత్రాలు స్వీకరించబడవు

ప్రచురణ విషయాన్ని వెంటనే తెలియచెయ్యడం కష్టం

నిరాకరించబడిన రచనలను త్రిప్పి పంపడానికి మాకు కనీసం ఒక మాసమైనా వ్యవధి అవసరం ఫొటోలు, చిత్రాల విషయంలో యింకా ఎక్కువ వ్యవధి కావలసివుంటుంది.

ప్రచురించే వానిని గురించి ప్రచురించే ముందు మాత్రమే తెలియపరచగలము.

మాకు పంపిన రచనలను, ఫొటోలను, చిత్రాలను గురించి మా కార్యాలయం నుంచి ఎవ్విధమైన సమాచారమూ అందనిదే, వాటి ప్రతులను యితర పత్రికలకు పంపవద్దని ప్రార్థన.

రచయితలూ, చిత్రకారులూ, సహృదయంతో సహకరించగలరని విశ్వసిస్తున్నాము.

—సంపాదకుడు.

★ సమస్య తీరింది ★

"ఆయనకోరేది నా వివాహమే కనక. పైపెచ్చు సంతోషిస్తారు"

"నాకు నమ్మకంలేదు"

అహల్యదగ్గరగా జరిగాడు, ఒకచెయ్యి ఆవిడ నడుంచుట్టూపోనిస్తూ—అహల్యవొంటి చేతి కౌగిట్లోనే ఇరుక్కుంది

అహల్య దగ్గరకు జరిగింది ఇద్దరూ జీవితంలో తొలిసారిగా కొత్త అనుభూతులు పొందుతున్నట్టున్నారు — మైమరచిపోగారు.

"చలి వేస్తోందా ?"

"లేదు"

"ఏమో; మీరసలేసుకుమారులుకూడాను"

సుకుమార్ నవ్వేడు! అహల్యముత్యాల పల్వరస చీకట్లో మెరిసింది

రైలు బైలుదేరినట్టుంది ముదటిగంట మ్రోగింది. దీపాలు వెలిగించారు! జనం హడావుడి, పోర్టర్లగోలా తిరిగి విజృంభింపసాగింది.

"మీ వుద్యోగానికేమన్నా... "

"ఏం భయంలేదు. సెల్లాళ్ళు సెలవు పెడితే వాళ్లే ట్రాన్స్ఫర్ చేస్తారు—మరో వూరు"

అహల్యతో చెప్పివెళ్లి సుకుమార్ రెండు టికట్లు తీసుకున్నాడు.

రైలు సైట్ కాగానే రెండోగంట మోగింది

రైలు ప్లాట్ ఫారంవద్దఆగింది జనమంతా దిగసాగారు; అంతకంటె ఎక్కేవాళ్ళ తొందర మరీని

అహల్యా సుకుమారులు ఇంటర్ కొసు పెట్టెవద్దకు వెళ్లారు. అక్కడెవడో ఆఫీసరు సామాన్లు దిగుతుండడంవల్ల మూడునిమిషాలు వాళ్లు నుంచోవల్సి వచ్చింది

చివరికి రైలు ఎక్కబోయారు. "ఆగండి!" అనే కేకలు వినపడ్డాయి

సుకుమార్ ఆశ్చర్యపోయాడు! ఎవరు చెప్మా ? పోలీసు కాదు గద !

ఆ ముసలాయన వొగర్చుకుంటూ వచ్చాడు.

సుకుమార్ కు ఏంచెయ్యాల్లో తోచలేదు తల తీసినట్టయింది శరీరం భూమిలోకి చొచ్చుకుపోతుందేమో అనుకున్నాడు ప్రయత్నమంతా గంగ కల్సినందుకు మండిపోసాగాడు.

"రండి. బయట టాక్సీవుంది" అన్నారు ఆముసలాయన

"పదండి" అంది అహల్య

సుకుమార్ అనుసరించక తప్పలేదు కారులో ఆయన అన్నాడు! "ఈమాత్రం దానికి ఇంత ఆర్భాటమెందుకు? నాకూతురు పెళిసమస్య తీరింది ! నన్నుడుగు నతేనే పెళ్లిఏర్పాట్లు చేసేవాణ్ణిగా"

సుకుమార్ ఎదో పరాభవం జరుగుతుందనుకున్నాడు. కాని కథ అడ్డంతిరిగినా, మలుపు మంచికే వొస్తున్నందుకు తనలోనే సంతోషించాడు

వెళవ సెలవు ! సెల్లాళ్లుఅనవసరంగా జీతం లేకండా పెట్టాల్సివచ్చును

* * *

పెళ్లిఐన కొన్నాళ్లకి అహల్యని అడిగాడు.

"మన ప్రేమకలాపం సంగతి మీనాన్నకి తెల్సా ?"

"ఆఁ !"

"మనం పారిపోదామనుకున్నది ?"

"ఆఁ!"

"మరెందుకు ఊరుకున్నారు?"

"అందుకనే"

"అంటే"

"మన పెళ్ళి కావాలని మానాన్న గొప్ప దూరదృష్టికలవారు అసలు పైఏర్పాటు ఏర్పర్చిందికూడా నా పెళ్లినిగురించే"

"అదెట్లా?"

"ఎట్లాఅంటే మనుషులకు ఎదటివస్తువులపై ఆకర్షణఉండదు; దూరపుకొండలు నునుపుగా, నీలంగా వుంటాయని భ్రమపడి మోజు పడతారు అని మానాన్న నమ్మకం. దీన్ని నిరూపించడానికే ఈవిధంగా చేశారు"

"అదిగాక మామూలుగా పెళ్ళిచూపులకు పిలుస్తే నిచ్చెనెక్కుతున్నారు యువకులు ప్రేమలోపడేలాచేస్తే కట్నంభ్రమపోతుందని మానాన్న ఎత్తు ఎత్తారు"అంది.

"అయితే నీ కెలా కలిగింది, ప్రేమ"

"మీసుకుమారత్వాన్ని చూసి"

సుకుమార్ అలాగే కుర్చీలో చతికిలబడి "సాహసకార్యం చెయ్యబోయిసాలెగూట్లో చిక్కడలేదు కద!" అనుకున్నాడు. ★

"ఏవయ్యా! నువ్వు ఆపెల్లి మెళ్ళో నగఎత్తుకు పోతూండగా చూచిననలుగురి సాక్ష్యం బలంగావుంది. నువ్వు చెప్పుకునేది ఏమన్నావుందా" ముద్దాయిని ప్రశ్నించాడు న్యాయాధికారి.

"నేను ఏపాప పుణ్యమూ ఎరగనండి"

"మరి సాక్ష్యం సంగతో?"

"తామీవిషయం చూడేలేదని వెయ్యమంది చేత సాక్ష్యం పలికించగలనండి" అన్నాడుముద్దాయి ధీమాగా.

జి. కేశవరావు.

"ఏమండోయ్ ప్లీడరు గారూ! గంటనుంచీ మీరు చెప్పేవాదనంతా యీ చెవి నుంచి ప్రవేశించి అటునుంచి పోతూవుంది" అని మరో చెవి చూపించాడు మున్సబుగారు- ఆయనవాదనలో సారంలేదని సూచిస్తూ.

"అల్లా నిరాటంకగా బయటికిపోవటం మాకు చాలా యిబ్బందిసుమాండి" అని ఆ ప్లీడరు తనకష్టం చెప్పుకుని, ఆపైనఅన్నాడు

"అందుకనే తమ ముందు మున్సబుగారు వాదనవినేటప్పుడల్లా పెన్సిలు ఆరెండో చెవిలో దోపుకు నేవారు."

జి కేశవరావు

* * *

తండ్రి: అబ్బాయీ !రఘూ నువ్వుక్లాసులో ఆఖరువాడవుటే మిటి? ఈరోజు తెలిసింది!

రఘూ: అవునునాన్నా! నా తప్పేమీ లేదు. తప్పంతా మా క్లాసులో రాముఅనే కుర్రాడిది నాన్నా! చిన్నతనాన్నుంచీ మా బడిలోనే తగలడ్డ పీనుగు ఇప్పుడు సర్టిఫికేటు పుచ్చుకొని లేచి చక్కాపోయాడు. అందుకని ఇల్లావచ్చింది.

యం. వి. సీతాపతిరావు, బందరు.